అభివృద్ధి దిశగా తెలంగాణ

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు

గద్వాల కలెక్టరేట్‌లో జెండావిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, జూన్ 2 : రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తున్నదని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై నేటితో పదేండ్లు నిండాయని దీంతో జిల్లాల్లో దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్రఅవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కలెక్టర్ సంతోష్ హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని కలెక్టర్ తన ప్రసంగంలో వివరించారు. ఆరుగ్యారెంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. త్వరలో గృహజ్యోతి పథకాలతో పాటు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి వచ్చిన తర్వాత 29,384 ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం గ్రూప్-1,2,3,4 నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. గ్రూప్-1 పరీక్షకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. యాసంగి పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా కింద కోటీ57లక్షల 51వేల ఎకరాలకు రూ.7,625 కోట్లు నిధులు విడుదల చేసిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు అన్ని పాఠశాలల్లో కమిటీలు వేసి పాఠశాలలను అభివృద్ధి చేసిందన్నారు. పాఠశాలల ప్రారంభానికే ముందే ప్రభుత్వం రాష్ట్రమంతటా బడిబాట కార్యక్రమం నిర్వహించి బడి బయట పిల్లలను బడిలో చేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలు మహిళా సంఘాల వారితో కుట్టించి పాఠశాలల ప్రారంభం నాటికి అందజేస్తామన్నారు. అనంతరం తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు.అంతకుముందు స్మృతివనంలో అమరువీరుల స్థూపానికి, జిల్లా కేంద్రంలో పాతబస్టాండ్ వద్ద 1969 తొలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన పాశం సర్వారెడ్డి, వేణుగోపాల్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఎస్పీ రితిరాజ్, ఆర్డీవో రాంచందర్, జెడ్పీచైర్‌పర్సన్ సరిత, కలెక్టరేట్ ఏవో వీరభద్రప్ప, మున్సిపల్ చైర్మన్ కేశవ్ పాల్గొన్నారు.

గద్వాల ఎస్పీ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న ఎస్పీ రితిరాజ్

ఎస్పీ కార్యాలయంలో..

గద్వాల అర్బన్, జూన్ 2 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రితిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. అనంతరం గతేడాదిలో రాష్ట్ర స్థాయిలో సేవ పతకాలు సాధించిన ఏఆర్ ఎస్సై పుల్లన్న, హెడ్ కానిస్టేబుల్ కృష్ణుడు, భాస్కర్, హుస్సేన్, వీరన్న, విజయ భాస్కర్ రాజు, జ్యోతిప్రకాశ్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, లక్ష్మీనారాయణ తదితర సిబ్బందికి మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో సాయుధ దళ డీఎస్పీ నరేందర్‌రావు, అధికారులు జమ్ములప్ప, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేశ్

అమరుల ఆశయ సాధనకు కృషి

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- వైభవంగా దశాబ్ది ఉత్సవాలు

వనపర్తి కలెక్టరేట్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, మే 2 : తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి, మలి దశ ఉద్యమంలో సర్వం త్యాగం చేసిన ఎందరో అమరవీరుల ఆకాంక్షలు, ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ కోరారు. ఆదివారం తెలంగాణ ఆవిరర్భావ దినోత్సవ వేడుకలను కలెక్టరేట్‌లో ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి అమర వీరుల స్థూపానికి నివాళులర్పించి, జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం పేదరికంలో ఉండి అభివృద్ధికి నోచుకోలేదని, అన్ని రకాల వనరులున్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాకపోవడంతో నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం దశాబ్దాల కాలం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగు, తాగునీరు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇదేక్రమంలో ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం,ప్రైవేట్ రంగంలో కూడా అధిక ఉద్యోగాలు పొందేందుకు ప్రభుత్వం ఉత్తమ పారిశ్రామిక విధానాన్ని అవలంబిస్తుందన్నారు. ప్రజలకు పారదర్శకంగా ప్రజాపాలన అందిస్తూనే , మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. రైతు భరోసా కింద 1,74,993మంది రైతులకు పెట్టుబడిసాయం పంపిణీ కింద రూ.180 కోట్లు ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. అంతకుముందు జిల్లా పోలీస్ యంత్రాంగం నుంచి కలెక్టర్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహేశ్, ఎంపీపీ కిచ్చారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏవో భానుప్రకాశ్, ఆర్డీవో పద్మావతి, జెడ్పీసీఈవో యాదయ్య, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి ఎస్పీ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ రక్షితామూర్తి

అందరికీ ఒకే రకమైన సేవలు అందించాలి

వనపర్తి టౌన్, జూన్ 2 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రక్షితా మూర్తి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడంలో పోలీసుల పాత్ర ఎంతో ఉందని, సమాజంలో ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని సంఘ విద్రోహులపై కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఏఆర్) వీరారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ కృష్ణకిశోర్, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ మునిరిజర్వ్, ఎస్సైలు అప్పలనాయుడు, శ్రీనివాస్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులను సన్మానించిన కలెక్టర్

విద్యార్థులను సన్మానిస్తున్న కలెక్టర్

గద్వాల,జూన్ 2 : కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్స వేడుకల్లో 2023-2024విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వపాఠశాలల్లో పదో తరగతి చదివి 10జీపీఏ సాధించిన తొమ్మిది మంది విద్యార్థులను కలెక్టర్ సంతోష్ జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే చివరి నుంచి రెండో స్థానంలో జిల్లా నిలిచిందని, వచ్చే ఏడాది మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత విద్యార్థులను స్ఫూర్తి గా తీసుకొని వచ్చే విద్యాసంవత్సరంలో మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పదోతరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించినట్లు కలెక్టర్ తెలిపారు. వంద శాతం రిజల్ట్ సాధించిన ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కలెక్టర్ సన్మానించారు. 9జీపీఏపైగా 335 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా వారికి ప్రధానోపాధ్యాయులతో ప్రశంసాపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచేందుకు బడిబయట పిల్లలను బడిలో చేర్పించే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి అధికారులు ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తామన్నారు. టీచర్ల కొరత లేకుండా చూస్తామని ఎక్కడైనా టీచర్ల కొరత ఉంటే విద్యావలంటీర్లను తీసుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి

కొవ్వొత్తులతో అమరులకు నివాళులర్పిస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు

అయిజ, జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో అఖిలపక్ష కమిటీ నాయకులు కొవ్వొత్తులను చేతబూని అమరులకు నివాళులర్పించి, వారి త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తొలి, మలిదశ ఉద్యమంలో అనేక మంది అశువులు బాశారని కొనియాడారు. కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆవిర్భావ దినోత్సవం

- జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, జూన్ 2 : జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల వ్యాప్తంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంబురంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రం, మండల కేంద్రాలు, ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్టీ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మిఠాయిలను పంచి సంబురం చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఎంఏఎల్‌డీ కళాశాలలో..


అలంపూర్ చౌరస్తా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో..

కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధిచెప్తారు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

వనపర్తి, మే 2 : అధికారమదంతో రాజ్యమేలుతున్న సీఎంకు త్వరలోనే ప్రజలే బుద్ధి చెప్పుతున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంపై బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రలోభాలకు గురిచేసి ప్రజాప్రతినిధులను పార్టీలోకి చేర్చుకున్నా వారిలో బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం, ప్రేమతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించారని తెలిపారు. ఈనెల 4వ తేదీ లోకసభ ఎన్నికల్లో కూడా భారీ ఎత్తున ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, కంచెరవి, నాగన్నయాదవ్, ఇమ్రాన్, గిరి, శ్రీనివాసులు, సత్యం, క్రాంతి, మహేశ్వర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, డేనియల్, సురేశ్, సుబ్బు, ప్రేమ్‌కుమార్, పాషా, బాబూనాయక్, కురుమూర్తి, రహీం, ఖదీర్, వెంకటేశ్, రఘువర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి, మాధవ్‌రెడ్డి, రాజునాయక్, శంకర్‌నాయక్, ధర్మశాస్త్రి, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో పటాకులు కాల్చి విజయకేతనం చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో న్యాయం గెలిచింది

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ

మదనాపురం, జూన్ 2 : ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో న్యాయం గెలిచిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ అన్నారు. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపొందిన సంద ర్భంగా మండలకేంద్రంలో బాలకృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పటాకు లు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంనా రాయణ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు, ప్రవీణ్‌రెడ్డి, రమేశ్, సత్యం యాదవ్, కుమార్, శ్రీనివాసులు, వెంకటేశ్, కృష్ణయ్యనాయుడు, రమేశ్ పాల్గొన్నారు.

మదనాపురంలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ గెలుపు సంబురం

గద్వాల, జూన్ 2 : ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీగా నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంతో జోగుళాంబ గద్వాల జిల్లాకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, పాతబస్టాండ్, కృష్ణవేణి చౌక్ తదితర ప్రాంతాల్లో పటాకులు పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. జిల్లా కేంద్రంలో సంబురాలు అంబరాన్నంటాయి. మోటర్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సంబురాల్లో ఎంపీపీలు విజయ్, ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీలు సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణనాయుడు, కౌన్సిలర్లు నాగిరెడ్డి, మురళి, నరహరిశ్రీనివాసులు, దౌలు, నాయకులు వేణుగోపాల్, గోవిందు, మజీద్, సతీశ్‌కుమార్, కుర్మన్న, రిజ్వాన్, రామకృష్ణశెట్టి యూత్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జూన్ 2 : మహబూబ్‌గర్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి గెలుపొందడంపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలో బిజ్వారంలో ఎంపీపీ రాజారెడ్డి ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జయమ్మా నర్సింహులు, లక్ష్మన్న, బీఆర్ఎస్ నాయకులు నరేందర్, యాకోబు, మధు, పరశురాముడు, తిమ్మరాజు, వార్డు సభ్యులు నర్సింహులు, గోవిందు, కిష్టన్న, వీరన్న, బద్రి, తిమ్మప్ప, గోకారి, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గెలుపుతో..

అయిజ, జూన్ 2: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. అయిజ పట్టణంలోని ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్లలో చేపట్టిన అభివృద్ధిని గ్రహించిన జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని బీఆర్ఎస్ నాయకుడు అంజిబాబు తెలిపారు.

ఎర్రవల్లి చౌరస్తాలో..

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 2: ఎర్రవల్లి మండలంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమంపై దృష్టిసారించాలి

ధరూరు, జూన్ 2 : ఆరు గ్యారెంటీలు, అసాధ్యమైన హామీలను ఇచ్చి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి మహబుబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపు గొడ్డలి పెట్టులాంటిదని వైస్ ఎంపీపీ పచ్చర్ల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రలోభాలకు లొంగకుండా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేసిన ప్రజాప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇకనైన ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టాలని హితబోధ చేశారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, జూన్ 2: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి గెలుపొందిన సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతుబంధు మాజీ మండల కన్వీనర్ వెంకటయ్య నాయుడు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గోపాల్ పేట, రేవల్లి మండలాల్లో..

గోపాల్‌పేట, జూన్ 2 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపుపై ఆదివారం గోపాల్ పేట, రేవల్లి మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం స్తూ పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాలరాజు, రైతు బంధు గ్రామ అధ్యక్షుడు మన్యం నాయక్ పాల్గొన్నారు.

గద్వాల జిల్లా కేంద్రలో బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

కొత్తకోటలో బీఆర్ఎస్ నేతల సంబురాలు

డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

పెబ్బేరు, జూన్ 2 : బైక్, డీసీఎం ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని అయ్యవారిపల్లె వద్ద చోటుచేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి కథనం మేరకు అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన కె.ఆనంద్ (40)బైక్‌పై వెళ్తున్న క్రమంలో పెబ్బేరు నుంచి కొల్లాపూర్‌కు వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆనంద్‌ను చికిత్స నిమిత్తం కర్నూల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

వీపనగండ్ల, జూన్ 2: మండలకేంద్రంలోని కానమోని సత్యనారాయణ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 8తులాల బంగారు అభరణాలు, 12 తులాల వెండి, రూ.56,500 నగదు చోరీ చేసిన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. స్థానికులు, ఎస్సై నందికర్ కథనం ప్రకారం.. ఆదివారం ఉదయం 10గంటల తర్వాత సత్యనారాయణ కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి వనపర్తికి బయలు దేరాడు. అప్పటికే ప్రణాళికతో ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలోని బంగారు, వెండి ఆభరణాలతోపాటు డబ్బులను ఎత్తుకెళ్లారు. విషయం గమనించిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందజేయడంతో ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేశారు. వనపర్తి నుంచి వచ్చిన క్లూస్ టీం సిబ్బంది వేలిముద్రలు తదితర ఆనవాలు సేకరించారు.

టిప్పర్ బైక్ ఢీ : ఇద్దరికి గాయాలు

గోపాల్‌పేట, జూన్ 2 : టిప్పర్ బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్సై తిరుపతిరెడ్డి కథనం మేరకు.. రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన రాములు, శివ ఆదివారం బైక్‌పై బండరావిపాకులకు వెళ్తుండగా టిప్పర్ ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. ఈప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న రాములు, శివ గాయపడ్డారు. చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. శివ తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ వెంకటయ్య పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794